# 9

# నాలుకకు కళ్ళెము వేయుట (3:1–12)

సగటు మానవుడు ఒక రోజుకి 20 టైప్ చేసిన పేపర్లుకు సరిపడు మాటలు మాట్లాడగలడని వాగ్వివాద నిపుణులు అంచనా వేసారని తెలుసుకొనుట ఆశ్చర్యకరము. అట్టిది ఒక నెలలో 300 పేజీలు గల రెండు నోట్ పుస్తకాలు నింపుటకు అలాగే నెలకు 24 పుస్తకాలు, 50 సంవత్సరాల మాటల కాలంలో 1200 సంపుటికలకు సరిపడును. ప్రత్యక్షంగా, మాట్లాడుట అనునది మన జీవితంలో చాలా ఎక్కువ భాగమును ఆక్రమించి ఉంది. అది జీవితంలో ఎంత అధిక స్థానాన్ని ఆక్రమించిందంటే అనేక పాఠశాలలో నేడు ఈ వాక్చాతుర్యాన్ని పెంచుకొను కోర్సులు ఏర్పాటు చేస్తున్నారు.

మాట అనునది జీవితంలో ఒక గొప్ప పాత్ర వహిస్తుంది, అందుకే మన దైనందిక జీవితంలోని సంభాషణలో మన విశ్వాసము తప్పక పని కలిగియుండవలెనని యాకోబు తెలియజేసెను. కొందరు ఆయన పత్రికను "క్రైస్తవ సంభాషణ పెంపొందించు పుస్తకము" అనుటను గూర్చి ఆయన అక్కర కలిగియున్నాడు. ఈ పుస్తకములోని వచనాలు దాదాపు 20% సంభాషణను గూర్చి మాట్లాడుచున్నవి.

మన పాఠములోని వాక్య భాగమైన యాకోబు 3:1–12, నూతన నిబంధనలో మాట తీరును గూర్చిన వాదన విశేషమైనది అయి ఉంది. ఈ వాక్య భాగములో యాకోబు సమస్యకు కేంద్రమైన, పెద్ద నాళమైన, నాలుకవరకు వెళ్ళాడు. 20వ శతాబ్ద క్రైస్తవులు ఈ వాక్యభాగము యొక్క సమస్య మరియు దానికి జతయైన సందేశమును కేవలము పురాతనమైనదిగా మాత్రమే ఎంచరాదు. మనమందరము ఎప్పుడో ఒకప్పుడు మన నాలుకతో పోరాడి ఉంటాము.

### నాలుక యొక్క ప్రాధాన్యత (3:1, 2)

ఆయన చెప్పిన మొదటి మాటలు కొన్ని సంవత్సరాల వరకు ఉపదేశకులు మరియు బోధకులు గంభీరమైన ప్రతిఫలాన్ని పొందేటట్టు చేసాయి. "నా సహోదరులారా, మీలో అనేకులు బోధకులు కాకుండుడి" (3:1ఎ). యాకోబు చేసిన ఒక ఆశ్చర్యకరమైన ప్రకటన యిది. ఉపదేశకులను నిరుత్సాహపరచు ఉద్దేశము యాకోబునకు లేదని యితర వచనాలు స్పష్టపరుస్తున్నాయి (హెబ్రీయులకు 5:12; ఎఫెసీయులకు 4:11). ఆయన చెప్పునది ఏమనగా, బాధ్యత లెక్క ఒప్పుచెప్పవలసినవానిగా చేస్తుందని. అందుకే యాకోబు బోధకులు కఠినమైన తీర్పు పొందుదురని తెలుసుకొనగోరెను. బోధించుట అనునది ఏ వ్యక్తికైనా సరే ఒక తీవ్రమైన వృత్తిగా పరిగణించబడాలి. క్రైస్తవ ఉపదేశకులకు ఒక గొప్ప విలువైన వారసత్వము ఉంది. అతడు యూదుడైన రబ్బీ యొక్క అడుగుజాడలను అనుసరించును. ప్రజలకు బోధించుటలో అనేకులైన బోధకులు (రబ్బీలు) ప్రత్యేకమైన గొప్ప పనిని చేసిరి. కానీ తరచూ రబ్బీలు (గురువులు) ఎంత ఘనమైన గౌరవముచే ఆదరించబడేవారంటే వారి అహం పొంగి వారు నశించిరి. వారికిచ్చిన గౌరవము చాలా గొప్పదై యూదులైన యవ్వనస్తులు వారి తల్లిదండ్రుల కంటే ఎక్కువ తమ రబ్బీలను గౌరవించే విధముగా బోధించబడిరి. ఉదాహరణకు

ఎవరైన శత్రువులు ఆ పట్టణాన్ని చెరపట్టి తమ తల్లిదండ్రులను రబ్బీలను అపహరిస్తే మొదట రబ్బీలే విడిపింపబడేవారు. ప్రజల వద్దనుండి ఈ విధమైన గౌరవముతో ఏ విధంగా రబ్బీలు యేసు (మత్తయి 23:2-7) చెప్పినట్టు అంతమయ్యేవారో అర్థం చేసుకొనుటకు కష్టమైనది కాదు. అదే ప్రమాదాన్ని నేడు ఉపదేశకులు ఎదుర్కొంటున్నారు ముఖ్యముగా సువార్తికులు. యవ్వనస్తులు దూకుడు స్వభావం కలిగి కుటుంబమునుండి, స్నేహితులనుండి మెప్పు కొరకు తప్పుడు కారణాలతో సువార్తికులుగా బోధించుటకు దిగుదురు కాని పనిలోని భారము, ఒత్తిడి, శ్రమను గూర్చి తెలుసుకొన్నప్పుడు దానిని విడిచిపెట్టుదురు. ఆ కారణాలచే ఈ పనిలో నిలుచుటకై ప్రయత్నించువారు ఆత్మీయంగా రబ్బీలవలె గర్విష్టులగుదురు.

సువార్తికులు, బోధకులు మాత్రమే వారి నాలుకతో పాపము చేయుటకు శోధించబడినవారు కారు. నాలుక అనునది అదుపు చేయుటకు కష్టమైనది. ప్రతి క్రైస్తవుడు తన నాలుకపై ఒక స్థిరమైన జాగరూకతను కలిగియుండుట అనునది తప్పని సరియైనది. "... ఎవడైనను మాటయందు తప్పనియెడల అట్టివాడు లోపము లేనివాడై, తన సర్వశరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగలవాడగును" (3:2) అని యాకోబు చెప్పినప్పుడు ఆయన స్వాధీనపరచుకొనుటకు కష్టమైన వాటి యొక్క జాబితాను చెప్పుచూ, నాలుకను స్వాధీనపరచుకొనుట చాలా కష్టమైనదని చెప్పుచున్నాడు. మీరు మీ నాలుకను స్వాధీనపరచుకొన గలిగితే సమస్తమును స్వాధీనపరచుకొనగలరు.

### నాలుకను స్వాధీపరచుకొనుట (3:3, 4)

కష్టమైయున్నది కాబట్టి, ప్రతి క్రైస్తవుడు తప్పక నాలుకను స్వాధీనపరచుకొనుటకు ఎల్లప్పుడు పని చేయవలెను. ఒక్కసారి యాకోబు ఉపయోగించిన ఉదాహరణలు చూడుము – గుఱ్ఱము నోట కళ్లెము, మరియు ఓడ యొక్క చుక్కాని. గుఱ్ఱమును కళ్ళెము రౌతు గుఱ్ఱమును నియంత్రించుటకు సహకరించును, అలాగే చుక్కాని ఓడ నడుపువాడు పెద్ద ఓడను నియంత్రించుటకు సహకరించును. 5వ వచనములో యిలా అంటాడు, "ఆలాగుననే నాలుక కూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును." ఓడను నియంత్రించుటకు కళ్లెమునకు నిరంతరమైన ఉద్రిక్తత అవసరం. నాలుక విషయంలోను అదే విషయం సరియైనది. మన నాలుకపై నిరంతరం నియంత్రణనను కలిగియుండాలి, లేదా నాలుక శరీరమును నియంత్రించలేనిదిగా ఉండుటకు అనుమతించును.

యాకోబు ఉదాహరణల నుండి మరొక విషయాన్ని చూపవచ్చును. కేవలం కళ్లెము, చుక్కాని మరియు నాలుక మాత్రమేకాదు, ప్రతికూలమైన ప్రతిశక్తిని తప్పక అధిగమించవలెను. కళ్లెము గుఱ్ఱము యొక్క ఆటవిక స్వభావాన్ని అధిగమించవలెను. అలాగే చుక్కాని కూడ తప్పక నావను ఆటంకపరచు ప్రతి ప్రవాహముతోను మరియు పెనుగాలులతోను పోరాడవలెను. అదే విధంగా మనుష్యుని నాలుక శరీరమును నియంత్రిస్తూ మరియు నడిపించవలసినదైయున్నది. అది దానికి ప్రతికూలమైన ప్రతిశక్తిని తప్పక అధిగమించవలెను. మనలోని ప్రాచీన స్వభావము మరియు చుట్టూ ఉన్న పాపపు ప్రపంచము మన మార్గములోని ప్రతి అడుగున ఎదురయ్యే పోరాటమును ఎదుర్కొనవలెను. రౌతు కళ్లెముచే నియంత్రించినట్టు, నావికుడు చుక్కానిచే నియంత్రించినట్టు, క్రీస్తు నాలుకను నియంత్రించేలా చేయవలెను. మన జీవితమునకు ప్రభువైయున్న యేసును మన నాలుక యొక్క ప్రభువుగా నుండునట్టు తప్పక

అనుమతించవలెను. మనము కీర్తనాకారుని యొక్క ప్రార్థనను ప్రతిధ్వనింపవలసినవారమై యున్నాము: “యెహోవా, నా నోటికి కావలియుంచుము, నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము” (కీర్తనలు 141:3)

## నాలుక యొక్క ప్రమాదములు (3:5–12)

యాకోబు నాలుకను నియంత్రించవలెనని ఎంతో తీవ్రంగా అభ్యర్థించెను. ఎందుకంటే అదుపుకాలేని నాలుకవలనైన ప్రమాదాలు ఆయనకు తెలుసు కాబట్టి. ఆ ప్రమాదాలను తెలియజేస్తూ యాకోబు నియంత్రణలేని నాలుకను గూర్చిన మూడు భయము పుట్టించు వాస్తవాల జాబితాను తెలియజేసెను.

మొదటిగా, యిది సమస్త శరీరానికి మాలిన్యము కలుగచేయునని యాకోబు చెప్పెను,

> … ఆలాగుననే నాలుక కూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును! నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును; అది నరకముచేత చిచ్చు పెట్టబడును (3:5, 6).

నాలుక కలిగించు నష్టము, అడవి మంటవలన కలుగు నష్టమువంటిదని యాకోబు చెప్పుచున్నాడు. అడవి నిప్పు అణచలేనిదై చిట్టచివరకు అది ప్రారంభమైన స్థానం నుండి ఎంతో దూరము వరకు సమస్త విలువైన సంపదను నాశనం చేయును. నాలుకను గూర్చి కూడ అదే విషయం సరియైనది. నాలుక నుండి వెలువడిన ఒక చిన్న రవ్వ అణచలేనిదై అది ప్రారంభమైన దగ్గర నుండి సమస్త జీవాలను నాశనం చేయును. “నరకముచేత చిచ్చు పెట్టబడును” అని యాకోబు చెప్పుటలో ఆశ్చర్యము లేదు. మనము ఒకరినొకరు ఈ విధంగా నాశనము చేసుకొనుటను బట్టి అపవాది ఎంతో సంతోషించును.

రెండవది, నాలుక సాధువుకాజాలనిది. “మృగ పక్షి సర్ప జలచరములలో ప్రతిజాతియు నరజాతిచేత సాధుకాజాలును, సాధు ఆయెను గాని, యే నరుడును నాలుకను సాధు చేయనేరడు, అది మరణకరమైన విషముతో నిండినది; అది నిరర్గళమైన దుష్టత్వమే” (3:7, 8) అని చెప్పునట్టుగా ఆత్మ యాకోబును ప్రేరేపించెను. చాలా స్పష్టంగా మనుష్యులు తమ నాలుకలను స్వాధీనపరచుకొను సామర్థ్యము లేనివారు. అణచలేని దానిని మరియు నిరర్గళమైన దుష్టత్వమును నియంత్రించి స్వాధీనపరచుకొనుటకు ఎవరైనా లేదా యింకా ఏదైన తప్పక నియంత్రణ చేయవలెను. పెద్ద ఓడ చుక్కానిచే నియంత్రించబడినట్టు, చుక్కాని నావికుడిచే నియంత్రించబడును. మరల మనము తప్పక మన జీవితమునకు ప్రభువును, పెదవులపై ప్రభువుగా ఉండునట్టు ప్రభువును అడగవలెను. ప్రచండమైన అగ్నిని నియంత్రించి దానిని శక్తి యొక్క మూలముగా స్వాధీనపరచుకొనుటకు ఆయన మాత్రమే శక్తివంతుడైన చాలినవాడు.

మూడవది, అణగద్రొక్కలేని నాలుక క్రైస్తవ విశ్వాసానికి విరుద్ధముగా ప్రవర్తించును అని యాకోబు చెప్పెను. ఆయన ఉపయోగించిన ఉదాహరణ చాలా తీక్షణమైనది: “నీటిబుగ్గలో ఒక్క జెలనుండియే తియ్యని నీరును చేదునీరును ఊరునా?” (3:11). ఈ ప్రశ్నకు సమాధానం “కాదు” అని ప్రతిధ్వనించుచున్నది. అది “అవునుగా” నుండుటకు మనకు తెలిసిన ప్రతిదానికి విరుద్ధముగా ఉండవలసినదైయున్నది. యాకోబు ఆ విధంగా

అడుగుట ద్వారా ఉదాహరణను కొనసాగించుతూ ముందుకు వెళ్ళెను. “నా సహోదరులారా, అంజూరపు చెట్టున ఓలీవ పండ్లయినను ద్రాక్షతీగెను అంజూరపు పండ్లయినను కాయునా? అటువలెనే ఉప్పు నీళ్లలోనుండి తియ్యని నీళ్లును ఊరవు” (3:12). క్రైస్తవులు చూడవలనని యాకోబు కోరుకున్న విషయమేమనగా, క్రైస్తవుడు తన నాలుకను ఆదివారము నాడు దేవుని మహిమపరచుటకు తరువాత వెనుకకు తిరిగి తన చుట్టూ ఉన్న యిరుగు పొరుగు వారిని శపించుటకు వారంలో మిగిలిన వారం రోజులను ఉపయోగించుట కంటే అస్థిరమైనది కాదు అని తెలుసుకొనగోరెను. ఏ క్రైస్తవుడైతే శపిస్తాడో, ప్రమాణం చేస్తాడో, లేదా ముచ్చట్లు చెప్పునో వారు నిజమైన సమస్యను కలిగియుండిరి (సామెతలు 4:23; మత్తయి 15:18). పనికిమాలిన నోరును, చెడు హాస్యమును, కఠినమైన మాటలతోనూ మరియు క్రొత్త పుకార్లను పుట్టించే వ్యక్తి ప్రత్యేకత కలిగిన ఏ క్రైస్తవ జాబితాలోను ఉండడెందుకు? ఎందుకంటే, ప్రపంచమంతా కూడ అదుపులేని నాలుకవలన కలిగే అస్తవ్యస్తాలను చూడగలదు.

**ముగింపు**

కీర్తనాకారుడు చెప్పాడు, “... నా నాలుకతో పాపముచేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును; భక్తిహీనులు నా యెదుట నున్నప్పుడు నా నోటికి చిక్కము ఉంచుకొందు ననుకొంటిని” (కీర్తనలు 39:1). మనము మన జీవితాలలో మార్పును తెచ్చుటకై విశ్వాసాన్ని ఎలా అనుమతించగలము? క్రీస్తును మన జీవితమునకు ప్రభువుగా చేయుట ద్వారా! మనము చెప్పువాటిని నియంత్రించుటకు ఆయనను అనుమతించుట కంటే మరి ఏ సవాలు చేయగల విషయాన్ని మనము కనుగొనలేము!